## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:123 | శుక్రవారం నవంబర్ 28 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దివ్యాంగులకూ..

### ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!




### - సుప్రీం కోర్టు

**ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలిగా..!**

సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ పై ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు 2లో

## ఆధార్ కార్డు

### పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? పేజి 2లో

## అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు భూమిపూజ



**అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమిపూజ చేశారు.**
**రూ.260 కోట్లతో రెండు దశల్లో పనులు చేపట్టనున్నారు.**
**ఆలయ ప్రాకారం, మహారాజగోపురం, ఆంజనేయస్వామి ఆలయాలు నిర్మించనున్నారు.**
**మాడవీధులు, అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.**

అమరావతి: దేవతల రాజధాని ఎలా ఉంటుందో.. అదే నమూనాతో ఏపీ రాజధాని అమరావతి ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, పవిత్ర కార్యక్రమానికి రైతులు సహకరించారని అభినందించారు. అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమిపూజ చేశారు. రూ. 260 కోట్లతో రెండు దశల్లో పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాకారం, మహారాజగోపురం, ఆంజనేయస్వామి ఆలయాలు నిర్మించనున్నారు. మాడవీధులు, అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు. మొదటి దశలో రూ. 140 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ. 92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు. రూ. 48 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, వాహన మండపం, రథ మండపం, పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు.

పేజి 2లో ▶

## బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన




## బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో




## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసు.. తితిదే జీఎం సుబ్రహ్మణ్యం అరెస్ట్



తిరుపతి: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో మరో వ్యక్తిని సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 10కి చేరింది. నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, వారికి సహకరించిన వ్యాపారులను మాత్రమే ఇప్పటి వరకు అరెస్టు చేసిన సిట్.. తాజాగా తితిదే కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ నేతృత్వంలోని సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం సుబ్రహ్మణ్యంను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు సమాచారం.

## మంగళగిరిలో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్



అమరావతి: మంగళగిరి మండలం ఆత్మకూరులో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహాలను మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం రూ. 1.72 కోట్లతో ఆధునీకరించిన శాఖా గ్రంథాలయ భవనాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయావరణలో మొక్కలు నాటారు.

బెక్‌హామ్‌కు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్

విజయనగరం జిల్లా కొత్తవలస ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ప్రఖ్యాత ఫుట్‌బాల్ దిగ్గజం డేవిడ్ బెక్‌హామ్‌కు మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులతో ఆయన గడిపిన ప్రతిక్షణం వారికి మరపురాని అనుభవంగా మారిందన్నారు. ఆటపాటలతో కూడిన ఉత్సాహం పాఠశాల వాతావరణాన్ని ఉత్సవంలా మార్చిందన్నారు. పిల్లల విద్య, కలలు, భవిష్యత్ కోసం బెక్‌హామ్ చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. పేజి 2లో

## కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు:




హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి: యనమల



అమరావతి: విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. పేజి 2లో

## దిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్..

### డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై దాడులు



హైదరాబాద్: మాదకద్రవ్య రహిత తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్న ఈగల్ పోలీసులు భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. దిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. దిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో దిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి 100 మంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పేజి 2లో

## మొక్కజొన్న రైతుల కోసం ప్రత్యేక చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: మొక్కజొన్న రైతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు అంశంపై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర సేకరణకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వెల్లడించారు. పౌల్ట్రీ, విత్తన, ఫార్మా సంస్థలు కొనుగోలును మరింత వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న సేకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించామని తెలిపారు. ఈ విడత 1.42 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయగా.. 8.18 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. పేజి 2లో

# తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

**మత్స్యకారుల, పరిశ్రమల కోసం బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించాలి**

**ప్రతి మత్స్య సొసైటీకి 10లక్షల ఆర్థిక సాయం చేయాలి**

**22తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిన రాష్ట్ర 4వ మహాసభలు**



కరీంనగర్(జనసముద్రం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే 2025%-%26 కు గాను బడ్జెట్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5వేల కోట్లు ప్రణాళిక బడ్జెట్లో కేటాయించి, ఖర్చు చేయాలని, ప్రతి మత్స్య సొసైటీ కి 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని టీఎంకే ఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 27వ తేదీన కరీంనగర్ పట్టణంలోని కోతి రాంపూర్ లోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో సంఘం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులతో రాష్ట్ర గోరింకల నరసింహ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కరీంనగర్ పట్టణంలో విజయవంతంగా మత్స్య కార్మిక సంఘం నాలుగో మహాసభలు జరిగాయని 22తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నదని 19మంది ఆఫీస్ బెరర్స్ 51మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో సుమారు 5500ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 5లక్షల 60వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల నుండి వస్తున్న రసాయనిక డ్రైనేజీ నీరు మొత్తం చెరువులు కుంటల్లో కలువడం వల్ల మత్స్య సంపద మొత్తం అంతరించిపోతుంది, తద్వారా అనేక రకాల జలచరాలు మత్స్య సంపద అంతరించిపోతుంది, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేయాలి, జలవనరులను కబ్జాలు కాలుష్యం నుండి కాపాడి మత్స్య వృత్తిని కాపాడాలని టీఎంకే ఎంకేఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని మాట్లాడారు. గత ప్రభుత్వంలో చేప, రొయ్య పిల్లల పంపిణీలో భారీ అవినీతి జరిగింది, మత్స్యకార సొసైటీ అకౌంట్లో నగదు జమ చేయాలని మత్స్య కార సంఘాలు ఎన్ని వినతిపత్రాలు ఎన్ని ఆందోళన చేసినా కమిషన్లకు లంచాలకు అలవాటు పడ్డ, ఆశపడ్డ పాలకులు టెండర్ల ద్వారా దళారీల ద్వారా చేప పిల్లల పంపిణీ చేశారు, గత పది సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లల పంపిణీ పై న్యాయ విచారణ జరిపించి బాధితులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది, అదే విదంగా ఈ సంవత్సరం ఇచ్చే ఉచిత చేప రొయ్య పిల్లలు మత్స్యకారులకు నాణ్యమైన సైజులో క్వాంటిటీ ఉండే విదంగా పారధర్శికంగా పంపిన చేయాలని కోరుతున్నాము.

గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సం. ఎన్నికలకు ముందు ఎన్సీడీసీ నుండి తెచ్చిన 1000కోట్ల రూపాయల రుణాలను

ఈ ఐదు సంవత్సరాలు కాలం గడిపి భారీ ఎత్తున అవినీతితో సంక్షేమ పథకాలు అమలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీ రుణాలు నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ద్వారా ఎన్ సి డి సి రుణాలు మత్స్య సహకార సంఘాలకు నేరుగా ఆర్థిక సాయం అందించాలి, సంక్షేమ పథకాలను పారదర్శకత్వంతో అవినీతి లేకుండా అమలు చేయాలి, నేటికీ వందలాది మంది వృత్తి ప్రమాదంలో చనిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఎక్స్రేషియో ఇన్సూరెన్స్ అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి. 33 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరపాలి, రాష్ట్ర, జిల్లా ఫెడరేషన్ల కు నామినేటెడ్ పోస్ట్ ద్వారా చైర్మన్ లను ఎన్నిక చేసి తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్యలను నిర్వీర్యం చేస్తున్నారు. వెంటనే అన్ని జిల్లాలకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికలు జరిపి. తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరపాలని, తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది. ఈ క్రింది సమస్యలు పరిష్కరించి తెలంగాణలో మత్స్యకారుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ ఉపాధ్యక్షులు పగడాల నాగేశ్వరరావు దీటి శ్రీనివాసరావు గాండ్ల అమరావతి రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్ భక్కి బాలమణి చంద్రి పుష్ప సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిట్టల వెంకటేష్ జునగరి గణేష్ కోశాధికారి పప్పు సదానంద నగర అధ్యక్ష కార్యదర్శులు మర్రి శశికళ నాగుల అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు భూమిపూజ

మొదటి పేజీ తరువాయి

రెండో దశలో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్‌రోడ్డు, అన్నదానం కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనుల్ని చేపడతారు. వీటికి రూ.120 కోట్ల వ్యయం కానుంది.2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి.. ఆలయాన్ని 2014-19 నాటి ప్రణాళికను మించి సకల హంగులతో అభివృద్ధి చేసేందుకు అడుగు ముందుకేసింది.

# బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులుతోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను ట్రింకోమలీ(శ్రీలంక)కి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో

మొదటి పేజీ తరువాయి

కేసు వివరాలు వెల్లడిస్తున్న గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

కృష్ణవేణి చౌక్ (గద్వాల): బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్య అని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది.

కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశపూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు.

ప్రత్యేకంగా తయారు చేయించిన బంపర్

హత్య కోసం బొలెరో వాహనానికి ప్రత్యేకంగా డిజైన్..

ఇది ప్రమాదం కాదని, రూ.25లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తేల్చారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు.

అందుకోసం కర్నూలు ఆటోనగర్‌లో బొలెరోకు ప్రత్యేకంగా బంపర్ తయారు చేయించారు. ఢీ కొడితే ఎదుటి వ్యక్తి అక్కడికక్కడే మరణించేలా, అదే సమయంలో వాహనానికి, అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలించలేదు. ఈ నెల 21న అదనుచూసి జాంపల్లి బస్టాండ్‌కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది.

**మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులు?**

జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపిన ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్య చేసేందుకు వినియోగించిన బొలెరో, నాలుగు కార్లు, రెండు బైకులు, 11 సెల్‌ఫోన్లు, 13 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సుపారీ కింద రూ.25 లక్షలకు ఒప్పందం కుదరగా.. రూ.8 లక్షలు ముందుగానే ఇచ్చారు. మరో రూ.8.5 లక్షలు డ్రా చేసి నిందితులంతా వెళ్తుండగా పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. వారి నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఐదుగురు గద్వాల జిల్లా వాసులు కాగా.. మిగిలిన నిందితులు కర్నూలుకు చెందిన వాళ్లు. వీరిలో కొందరిపై కేటీ దొడ్డి మండలంలో కేసులు నమోదై ఉన్నాయి. గతంలో మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులున్నాయి. అవి కూడా ప్రమాదాలా? లేక ఉద్దేశపూర్వకంగా చేసిన ఘటనలా? అనేది విచారణ జరపనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.

# విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి: యనమల

మొదటి పేజీ తరువాయి

కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

# దిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్..

మొదటి పేజీ తరువాయి



గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది.

# దివ్యాంగులకూ..

## ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!

మొదటి పేజీ తరువాయి

దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది.

ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ)తో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.

రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరు? అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.ం

## ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలిగా..!

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ పై ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు ప్రారంభించి.. ఆ తర్వాత బాధ్యతారాహిత్యంగా ఉండటం వింతగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారం గురించి ప్రశ్నించి ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అలహాబాదియా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన కేసుపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. "ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశమే కాదు. సామాజిక మాధ్యమాల్లో యూజర్లు జనరేట్ చేస్తోన్న కంటెంట్‌లోని లోపాలు ఎత్తిచూపుతోంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది ఓ అమూల్యమైన హక్కు. అయితే దాన్ని వక్రీకరించడం సరికాదు" అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. "ఇది అసలు సమస్య. 'నేను సొంతంగా ఓ ఛానల్‌ను క్రియేట్ చేశాను. అందువల్ల ఎవరికీ జవాబుదారీగా ఉండను' అన్న సంకేతాలు వెళు తున్నాయి. ఇది సరికాదు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "దేశ వ్యతిరేక కంటెంట్ ఉన్నప్పుడు.. క్రియేటర్ దానికి బాధ్యత వహిస్తారా? ఇలాంటి సందర్భాల్లో ప్రతిస్పందించేందుకు సమయం ఉండట్లేదు. అసభ్యకర కంటెంట్‌ను అప్‌లోడ్ చేసినప్పుడు.. అధికారులు చర్యలు తీసుకునేలోపే అది వైరల్‌గా మారుతుంది. లక్షల మంది దాన్ని వీక్షిస్తున్నారు. అలాంటప్పుడు దీన్ని ఎలా నియంత్రిస్తారు?" అని ధర్మాసనం ప్రశ్నించింది.

ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పుడు ఎందుకు ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. వినియోగదారులు సృష్టించిన సోషల్ మీడియా కంటెంట్‌ను నియంత్రించేలా నిబంధనలను తీసుకురావడానికి కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

# ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది.

కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

# కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు.

" ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంచాయతీ ఎన్నికలు

●ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలి ఎస్పీ రోహిత్ రాజు

జనసముద్రం న్యూస్ నవంబర్: 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 22 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 06 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలు 06 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను 04 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎఫ్ఎస్టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్),ఎస్ఎస్టి (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్),చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు డ్యూటీ పాస్‌పోర్ట్ అందుకున్న వెంటనే ఎఫ్ఎస్టి ఎస్ఎస్టి సిబ్బంది సంబంధిత ఇన్‌చార్జ్ అధికారిని సంప్రదించి వారి మొబైల్ నంబర్‌ను తీసుకొని వారితో సమన్వయం పాటించాలని సూచించారు తప్పనిసరిగా మండల ప్రధాన కార్యాలయంలోనే ఉండాలని రిలీవర్ వచ్చే వరకు డ్యూటీ స్థలాన్ని విడిచి వెళ్లకూడదని తెలిపారు తనిఖీ సమయంలో ఆపబడిన ప్రతి వాహనాన్ని సమయం వాహనం నంబర్,ప్రయాణ ఉద్దేశం తీసుకున్న చర్యతో సహా రిజిస్టర్‌లో సరిగ్గా నమోదు చేయాలని అన్నారు ఏదైనా నగదు మద్యం బహుమతులు బంగారం లేదా అనుమానాస్పద వస్తువులు దొరికితే వాటికి కాపలాగా ఉండి ఇన్‌చార్జ్ బృందానికి సహాయం చేస్తూ వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఎస్కార్ట్ చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా ఎస్‌హెచ్ఓ/సిఐ/డిఎస్‌పికి తెలియజేయాలని తెలిపారు తనిఖీ స్వాధీనం చేసే సమయంలో మొబైల్ వీడియో రికార్డింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు తద్వారా పారదర్శకతను నిర్ధారించి ఆరోపణలను నివారించవచ్చని తెలియజేశారు ఎలాంటి రాజకీయ పార్టీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూసుకోవాలన్నారు అలా కనిపిస్తే ఇన్‌చార్జ్ సూచనల మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు వాహనాల తనిఖీ సమయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు అన్ని విభాగాల అధికారులతో సమన్వయం పాటిస్తూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు సిబ్బంది భాద్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు

## పార్లమెంటు సమావేశాల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలని తీర్మానం చేయాలి.

టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 27



కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పార్లమెంటు సమావేశాల్లో ఇన్ సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులను టెట్ మినహాయించాలని తీర్మానం చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఇటీవల సుప్రీం కోర్టు ద్వారా సర్వీస్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు టెట్ పాస్ ఐ ఉండాలనే నిబంధనను సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం , సంఘాల తరుపున సుప్రీంకోర్టులో అపీల్ చేయడం జరిగింది అన్నారు. టెట్ పాస్ కాకపోతే ఉద్యోగమే పోయెటట్లు ఉందని ఇటీవల కొందరు ఉపాధ్యాయులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఎవరు అట్లాంటి అఘాయిత్యాలకు, దారుణాలకు చోటు ఇవ్వదని ధైర్యంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులిపుడు పుస్తకాలతో కుస్తీలు పట్టడం కష్టం అవుతుందన్నారు, టెట్ ఎపుడైతే అమలైందో దానికంటే ముందు సర్వీస్ లో వచ్చిన వారందరికీ మినహాయించాలని అన్నారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు టెట్ అనే అంశంపై గందరగోళం పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నా నేపథ్యంలో ప్రభుత్వం ఒక నిర్ణయాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు.

## పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

●నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్ 27



గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు. తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

## మొహమ్మద్ అఖిల్ అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి పట్టణంలో కుల మతాలకతీతంగా ముస్లిం సోదరుడు మహమ్మద్ అఖిల్ అయ్యప్ప స్వామి స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది మహమ్మద్ అఖిల్ గారి పెళ్లి రోజు మరియు అతని స్నేహితుడు గురునాథ్ స్వామి కుమార్తె సహస్ర జన్మదిన సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉండే అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసే అవకాశం మాకు దక్కినందుకు మేమెంతో సంతోషిస్తున్నామని అన్నారు పట్టణంలో హిందూ ముస్లిం అందరం కలిసి మెలిసి అన్నదమ్ములుగా ఉంటామని భగవద్గీత కురాన్ బైబిల్ అన్నిటి సారాంశం ఒక్కటేనని ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మన పద్ధతులు మన సాంప్రదాయాలు భావితరాలకు అందించాలని అందరం కలిసి మెలిసి ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరం కలిసి మెలిసి ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వాములు గురు స్వామి పెండం శ్రీనివాస్ గారు భాస్కర్ స్వామి నాగరాజు స్వామి మధు స్వామి నవీన్ స్వామి శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి.

జమ్మికుంట విలేకరుల సమావేశంలో ప్రణవ్..

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్ 27



తనుగుల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతుందనీ మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పూర్తిస్థాయి నివేదికరాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్టు ప్రజాధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసిన ఊరుకోమని హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని,వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని,ఒకవేళ చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయి కదా చిన్న పటాకా పేలిస్తేనే చల్లాచదరవుతాయనీ అలాంటిది ఇంత పెద్ద చెక్ డ్యాం పేల్చారని ఆరోపణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వాటి ఆనవాళ్లు చూపించడం లేదని అన్నారు.కరీంనగర్ వేదికగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విసిరిన సవాల్ కు కౌశిక్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదమని కాంక్రీట్ కి,గుండు రాయికి తేడా తెలవని కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటనీ,చెక్ డ్యాం పేల్చారు అంటున్న బీఆర్ఎస్ నాయకులు కాంక్రీట్ లో జిలెటిన్ స్టిక్స్ పెడతారా లేదా కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండరాలలో పెడతారా అని ప్రశ్నించారు?గతంలో మేము పరిశీలించినప్పుడు అక్కడ ఇలాంటి ఆనవాళ్లు ఏం కనబడలేదని,యధాస్థితిలో ఇల్లు నిర్మించేటప్పుడు కానీ చెక్ డ్యాం కట్టేటప్పుడు కానీ కింద రాళ్లు వేసి కడతారో అలాగే సమాంతరంగా రాళ్లు ఉన్నాయని,కౌశిక్ రెడ్డి మెదడు సరిగా పనిచేయదని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.నాసిరకమైన నిర్మాణం,కమీషన్ల కక్కుర్తి కోసం నిర్మాణాలు చేపట్టడం ద్వారానే ఇలాంటి నష్టం జరిగిందని,ఇసుకపై నిర్మాణం చేపట్టడం వలన ఇంతటి అనార్థం జరిగిందని,గతంలో 2022 లో కూడా ఈ చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని దీంతోపాటు విలాసాగర్,తనుగుల,మల్లారెడ్డిపల్లి,పెద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్ డ్యాంములు ఆనాడు కూలిపోయాయని అన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





అనంతారం గ్రామంలో మాజీ వార్డు సభ్యులు పల్లెపాటి నాగరాణి, రాజలింగం, వెంట మరియు 10మంది ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఫకీరు కొండల్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర మహేష్, సల్ల పాండు, మంద శివ ,నిరుడు శేఖర్,రాంబాబు శివ సాయి తదితరులు పాల్గొన్నారు..

## గ్రామపంచాయితీ నామినేషన్లపై సీపీ సన్‌ప్రీత్ సింగ్ కీలక సూచనలు

●కేశవాపూర్ క్లస్టర్‌ను సందర్శించిన

●సీపీ సన్‌ప్రీత్ సింగ్

●శాంతిభద్రతలపై సీపీ దృష్టి

●పోలీసు బందోబస్తు బలోపేతం

ఎల్కతుర్తి నవంబర్ 27(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కేశవాపూర్ క్లస్టర్‌ను గ్రామపంచాయితీ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో గురువారం రోజున వారంగల్ కమిషనరేట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా, శాంతిభద్రతల మధ్య సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.సీపీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత పకడ్బందీగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమాలు, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థులు మరియు ప్రజలు ఎలాంటి ఒత్తిడులు లేకుండా నామినేషన్లు దాఖలు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివాదాలు, గందరగోళం, అశాంతి పరిస్థితులు తలెత్తకుండా పోలీసు బందోబస్తును మరింత బలోపేతం చేయాలని సూచించారు.అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ దారా కవిత, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, సీఐ పులి రమేష్, ఎల్కతుర్తి ఎస్‌హెచ్ఓ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

**•సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 27**



జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుండి రాష్ట్ర రాజధాని వరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో విశేష ఆదరణ పొందింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో విమర్శకుల ప్రశంసలను కూడా పొందారు.మొన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల అభిమానానికి నిదర్శనం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లి జిల్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ముప్పై ఏళ్లుగా ఎమ్మెల్యే లేని లోటును భర్తీ చేస్తూ రోడ్లు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు విస్తృతం చేయడం, సంక్షేమ పథకాలతో సమాంతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల మన్నన పొందుతున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీకి చెందినదే. గత పది సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసింది. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులు, యువత, కార్మికులు, కర్షకులు, రైతులు, దళితులు, బీసీలు ఇలా అనేకవర్గాలకు ఇబ్బందులు కలిగించడంతో ప్రజా విశ్వాసం కోల్పోయింది. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రతి పక్షం చేస్తున్న విమర్శలు ప్రజలను ప్రభావితం చేయడం లేదు. రాష్ట్రంలో ప్రజా పాలన అమలు అవుతూ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పట్ల అభిమానాన్ని చూపుతున్నారు అని వ్యాఖ్యానించారు.

## హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వరల్డ్ టైక్వాండో అకాడమీకి ప్రదర్శన..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





యాదాద్రి భువనగిరి పట్టణంలోని స్థానిక జంకానా గూడా చౌరస్తా నందు హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వరల్డ్ టైక్వాండో అకాడమీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా ఆత్మరక్షణలో భాగమైన తైక్వాండో క్రీడ నేర్చుకోవడం ద్వారా శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉండవచ్చు, అలాగే సరైన ఆహారపు అలవాట్లను కూడా అలవాటుగా చేసుకోవాలని సూచించారు, అలాగే ఈ యొక్క క్రీడా నేటి సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు మరియు అకాడమీ నిర్వాహకులు హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ మరియు వరల్డ్ టైక్వాండో అకాడమీ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అకాడమీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాస్టర్ గుర్రం కృష్ణ విద్యార్థులకు ఇయొక్క క్రీడా సర్టిఫికెట్స్ విద్య ఉద్యోగాలలో ఎంతగానో ఉపయోగపడతాయని మరియు తల్లిదండ్రులకు దిశనిర్దేశం చేస్తూ నేటి భవిష్యత్తు తరాలకు తైక్వాండో క్రీడ ఎంతో ఉపయోగపడుతుందని, క్రీడాకారులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఇక్కడి నుంచి క్రీడాకారులు ఎదగాలని వారు కోరుకున్నారు అలాగే ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా టైక్వాండో మాస్టర్స్ ,తల్లిదండ్రులు, టైక్వాండో క్రీడాకారులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు.

**•కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు -**

**•మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 27**






మహబూబాబాద్ జిల్లా పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ దశను పూర్తిగా శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ డా.శబరీష్ తెలిపారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.

నామినేషన్ల సమయంలో ఎలాంటి అశాంతి, అవకతవకలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది హై అలర్ట్‌లో ఉన్నట్టు తెలిపారు.

### నామినేషన్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు:

జిల్లాలోని అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసులు బందోబస్తు ఏర్పాటు.

ప్రతి కేంద్రం వద్ద ఎస్సై సీఐ డీఎస్పీ, లు ప్రత్యక్ష పర్యవేక్షణ.

కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుంది.

అనుమతి పొందిన అభ్యర్థులు మరియు వారి సహాయకులకు మాత్రమే ప్రవేశం.

జనసమ్మర్దం, అనవసర గుంపులు, అతి ఉత్సాహ చర్యలపై కఠిన చర్యలు.

### ఎన్నికల నియమావళి కఠినంగా అమలు:

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమలులోకి వచ్చినట్టు ఎస్పీ తెలిపారు.

రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టం ప్రకారం ప్రవర్తించావలెను.

### చెక్‌పోస్టులు & వాహన తనిఖీలు:

జిల్లా సరిహద్దుల్లో మరియు ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు మరింత బలోపేతం.

అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు.

నగదు మరియు విలువైన వస్తువులు తీసుకెళ్ళేటపుడు సంబంధిత రసీదు తప్పనిసరి..

### నివారణ చర్యలు :

గత ఎన్నికల్లో సమస్యలకు కి కారణమైన వ్యక్తులపై రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండ్‌ఓవర్ చర్యలు.

జిల్లాలో ఉన్న అన్ని లైసెన్స్ ఆయుధాలు తాత్కాలికంగా స్వాధీనం.

ట్రబుల్ మేకర్లు, రౌడీషీటర్లు, కేడీలపై ప్రత్యేక నిఘా.

### పర్యవేక్షణ & పెట్రోలింగ్:

మండలాల వారీగా ప్రత్యేక నిఘా బృందాలు.

24x7 పెట్రోలింగ్, డ్రోన్లతో నిఘా (అవసరం అనిపించే ప్రాంతాల్లో).

అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100, జిల్లా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి.

### సోషల్ మీడియా నిఘా:

ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, ద్వేషపూరిత కామెంట్‌లపై కఠిన చర్యలు.

వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాలి రూమర్లు పంచే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.

### అభ్యర్థులకు ముఖ్య సూచనలు:

అనుమతి పొందిన వాహనాలే వినియోగించాలి.

లౌడ్‌స్పీకర్ వాడకానికి ముందస్తు అనుమతి తప్పనిసరి.

ర్యాలీలు కుల%-%మత విభేదాలు రేకెత్తించేలా ఉండకూడదు.

నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి అనుమతి పొందిన సహాయకులకే ప్రవేశం.

గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించగలరని మనవి ”

## డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.27)జనసముద్రం న్యూస్**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గురువారం రోజున వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్,మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అడ్వైజర్ పీజీ సుదర్శన్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మదన్ మోహన్,జిల్లా కన్వీనర్ బక్కిన నర్సింగ్ రావు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్,దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు సిరిసిల్ల శ్రీనివాస్,ఘట్కేసర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి శ్రీనివాస్,పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు,నగరం మున్సిపాలిటీ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు పంగ సంతోష్,కీసర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చినంగాని నరసింహ,ఎస్సీ సెల్ నాయకులు పి.జంగయ్య మరియు మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు ఒలంపియాడ్ మరియు ఎడ్యుకేస్ట్ టాక్ లో ప్రతిభ చాటిన ఇల్లందకుంట విద్యార్థులు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్ 27**




పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి తెలంగాణ మరియు ఎడ్యుకేస్ట్ టాక్ మండల స్థాయి పోటీలలో గురువారం రోజున పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ ఇల్లందకుంట మరియు మోడల్ స్కూల్ టేకుర్తి పాఠశాల విద్యార్థులు పెన్ పేపర్ కాంపిటీషన్ రాత పరీక్ష మరియు ఎలోకేషన్ ఉపన్యాస పోటీ నిర్వహించగా ఇల్లంతకుంట పాఠశాల నుండి ఉపన్యాస పోటీలో ఎం. రచన 9వ తరగతి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగినది. అలాగే పెన్ పేపర్ రాత పరీక్ష పోటీలో బి రాజేష్ 9 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగినది.విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీమ్ మరియు ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలోని ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్. వేణుగోపాల చారి, సిహెచ్. వేణు, కే. సత్యం, జి. కిషన్, టి. ఉమాదేవి, ఎం. సదానంద రెడ్డి, పి. పద్మ, ఎస్. కిషన్ మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మిని గెలిపించండి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.27)**



జనసముద్రం న్యూస్ భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మిని ప్రజలందరూ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.గురువారం రోజున హన్మాపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి నర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దయ్యాల లక్ష్మి గతంలో గ్రామ ఎంపీటీసీగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిందని,ఆదర్శవంతమైన ఎంపిటిసి సభ్యురాలుగా పని చేసిందని తెలిపారు.గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడి రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు,గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు,మహిళలు,అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆ ఉద్యమాలలో,పోరాటాలలో దయ్యాల లక్ష్మి ముందుండి పని చేస్తుందని తెలిపారు.గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే గ్రామం పైన సమగ్రమైన అవగాహన ఉన్న నాయకురాలు,ప్రజల పక్షాన నిరంతరం పనిచేసే దయ్యాల లక్ష్మిని సర్పంచిగా గెలిపించాలని నర్సింహ ప్రజలను కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,సర్పంచ్ అభ్యర్థి దయ్యాల లక్ష్మి,శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య,సభ్యులు రాగాల రాజేశ్వర్,బండి శ్రీను,దయ్యాల మల్లేశం,తెల్జూరి మాణిక్యం,తొటకూరి గణేష్,కుసుమ మదు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.27)జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



ఉప్పల్ శుభమస్తు కన్వెన్షన్ లో బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ సోదరి కుమార్తె సౌజన్య- శరత్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,నాయకులు డబ్బికార్ రాజేశ్వర్,నరేందర్ నాయక్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి : లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయాలి**

**జగిత్యాల నవంబర్ 27 జన సముద్రం జిల్లా ప్రతినిధి**




గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ ,మెట్ పల్లి మండలం గొర్రెపల్లి, సాతారం, మల్లాపూర్ మండలంలో మొగిలి పేట, రాఘవపేట, కుస్తాపూర్, కొత్త దాంరాజ్ పల్లి గ్రామాలలో నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలి.

# జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు పూర్తయిన ఏర్పాట్లు

- 508 గ్రామపంచాయతీలు
- 4508 పోలింగ్ స్టేషన్లు
- వచ్చేనెల 11, 14,17 తేదీల్లో పోలింగ్

జన సముద్రం న్యూస్, కోహెడ నవంబర్ 27:

( కోహెడ ప్రసాదరావు)



జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి వెల్లడించారు

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 508 గ్రామపంచాయితీలు, 4508 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, 27 నవంబర్ గురువారం నాడు మొదటి విడత నామినేషన్లను స్వీకరించడం జరిగిందని, తిరిగి 30 నవంబర్ న రెండవ విడత, 03 డిసెంబర్ న మూడవ విడత నామినేషన్లను స్వీకరించి, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పంచాయితీ ఎన్నికలు జరిగిన అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లు దాఖలుకు పోటీదారునితో పాటు మరో ఇద్దరిని మొత్తం ముగ్గురిని మాత్రమే లోపలికి అనుమతిస్తారని, ఒకరు ఒక దానికి మాత్రమే పోటీ చేయాలని, ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి అ పంచాయితీలో, వార్డు మెంబెర్ అ పంచాయితీలోని వార్డు ఓటరు జాబితాలో పేర్లు నమోదై ఉండాలని, అలాగే పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పోటీదారు నామినేషన్ పత్రాలతో పాటు ఫోటో, క్యాస్ట్, బర్త్ సర్టిఫికేట్ మరియు ప్రత్యేకంగ బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. నామినేషన్ స్వీకరించిన చివరి రోజు మరుసటి రోజు పరిశీలన, అదేరోజు చెల్లుబాటైన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని, ఆ మరుసటి రెండు రోజులలో అప్పీళ్లను స్వీకరించి , ఆ తరువాత రోజు ఉపసంహారణ, అదే రోజు పోటీచేయు అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

నామినేషన్ జనరల్ అభ్యర్థి రూపాయలు 2000 , రిజర్వ్ (ఎస్సీ,ఎస్టీ,బీసీ) 1000, వార్డ్ మెంబర్స్ ఎస్సీ,ఎస్టీ,బీసీ 250, ఇతరులు 500 రూపాయల డిపాజిట్ చెల్లించాలని సూచించారు. గ్రామపంచాయితీ లలో 5000 నుండి అంతకన్నా కన్నా ఎక్కువ జనాభా ఉంటే 2 లక్షల 50 వేలు, తక్కువగా ఉంటే 1 లక్షా 50 వేలు, వార్డు మెంబర్లు జనాభా ఎక్కువ ఉన్న చోట 50 వేలు, తక్కువ ఉన్న చోట 30 వేలు ఎన్నికల ఖర్చుగా ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

సర్పంచ్ గా పోటీ చేసే వారికి మాత్రమే ప్రచార వాహనానికి అనుమతి ఉంటుందని, ఆ వాహనానికి తహసీల్దార్ అనుమతిని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు ఇప్పటికే జిల్లాలో 5 చోట్ల అక్బర్ పెట్ భూంపల్లి, ముస్త్యాల, తోటపల్లి, జెల్లేలగడ్డ, వంటి మామిడి (జిల్లా బార్డర్ ల వద్ద) ఎస్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పాంప్లెట్, కరపత్రాలు, పోస్టర్ లను ప్రచురించినట్లయితే ఆ ప్రింటర్ల వివరాలను ప్రచురించాలని, దీనిని ఎక్స్పెండేచర్ రిజిస్టర్ లలో నమోదు చేయడం జరుగుతుందని, అదేవిధంగా స్టాటిస్టిక్స్ సర్వేలైన్ టీం కూడా క్షేత్ర స్థాయిలో ఎన్నికల ఖర్చులను పర్యవేక్షిస్తుందని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను రెండురోజుల ముందుగానే అందించాలని సూచించారు. యునానిమస్ అయిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల పరిశీలకులు నిర్ధారించిన తరువాతే ప్రకటించడం జరుగుతుందని, నామినేషన్ వేసే ప్రతి చోట హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు లిస్ట్ వివరాలను జడ్పి, ఎంపిడిఒ, ఆర్డీఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథ్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాలకు అభివృద్ధి బాట

**గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తుంది..**

**-బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 27



పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయన నిర్మల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బిజెపి కేడర్ కు సర్పంచ్ ఎన్నికలపై

అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు.గ్రామీణ రోడ్లు, పిఎం కిసాన్ నిధులు, మరుగుదొడ్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు,కేంద్రం నిధులతోనే కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య పరచాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.నరేంద్ర మోడీ సర్కార్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,రాబోయే రోజుల్లో కూడా గ్రామాల అభివృద్ధికి మరి నిధులు మంజూరు చేసి,అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు,నల్లా రవీందర్ రెడ్డి,యాతలం చిన్నారెడ్డి,కరిపే విలాస్ కుమార్,ఉపాధ్యక్షులు రమేష్,జిల్లా కార్యదర్శిలు మాదిరే శ్రీనివాస్, పుష్పూర్ నర్సిరెడ్డి,ఆత్మ నిర్భర్ భారత్ ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ పోల్సాని అనిల్ రావు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

# అంబాల స్వప్న ఎల్కతుర్తి సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్

- గ్రామంలో తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం
- పక్కా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల
- యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- మహిళల కోసం స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ
- పౌర సేవలను డిజిటలైజేషన్ ద్వారా వేగవంతం చేయడం
- ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల బలోపేతం



ఎల్కతుర్తి నవంబర్ 27 (జనసముద్రం)

ఎస్సీ రిజర్వేషన్ కేటగిరీకి చెందిన ఎల్కతుర్తి గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున అంబాల స్వప్న నామినేషన్ దాఖలు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న మాట్లాడుతూ,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ఎల్కతుర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నాను. ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపిస్తే ఎల్కతుర్తి అభివృద్ధికి నిస్వార్థ సేవలు అందిస్తాను,"అనితెలిపారు.నామినేషన్ కార్యక్రమంలో ఎంఎంసీ మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇప్పట్లో పెళ్లి ముహూర్తాలు లేనట్టే

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల రూరల్ నవంబర్ 27



పెళ్లి చేసుకోవాలనుకునే జంటలకు గృహప్రవేశాలు ఇతర శుభకార్యాలు చేపట్టే వారికి ముహూర్తాల కష్టాలు మొదలయ్యాయి దాదాపు 3 నెలల వరకూ మంచి ముహూర్తాలే లేవంటున్నారు పండితులు

ఇందుకు కారణం శుక్ర మూఢమే. 2026 ఫిబ్రవరి 18 వరకూ మంచి రోజుల కోసం వేచి చూడాల్సిందేనని చెప్తున్నారు మార్గశిర శుద్ధ షష్ఠి నుంచి మాఘ మాసం బహుళ అమావాస్య వరకు అంటే నవంబర్ 26 నుంచి ఫిబ్రవరి 17 వరకూ 83 రోజులపాటు మౌఢ్యమి ఉంటుందని అప్పటి వరకూ శుభ ముహూర్తాలు లేవని పేర్కొన్నారు గురు%అ%శుక్ర గ్రహాలు సూర్యుడికి దగ్గరగా వచ్చే కాలాన్ని మూఢంగా పరిగణిస్తారు ఈ సమయంలో రెండు గ్రహాలు బలంగా ఉండవని అందుకే వివాహం నూతన గృహప్రవేశం విగ్రహ ప్రతిష్ఠలు వంటి కార్యక్రమాలు నిర్వహించరు కాగా తప్పనిసరిగా చేసే పనులు నిత్యకర్మలకు మూఢమి వర్తించదు

ప్రతి సంవత్సరం మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండేవి ఫంక్షన్ హాళ్లు కమ్యూనిటీ హాల్స్ ఏవీ ఖాళీ ఉండేవి కాదు కానీ ఈసారి మాఘమాసంలో మూఢమి ఉండటంతో పెళ్లి ముహూర్తాలు కూడా లేక బుకింగ్స్ లేవని ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు వాపోతున్నారు పెళ్లి ముహూర్తం కోసం మూడు నెలలు ఆగాలి

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలోజాతీయ గీతాలాపన కార్యక్రమం “గీత విద్యాలయం లో నిర్వహించారు

జగిత్యాల నవంబర్ 27 జన సముద్రం జిల ప్రతినిధి






బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గీత విద్యాలయం పాఠశాలలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు,సభ్యులు పాల్గొని స్థానిక గీత విద్యాలయం ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వందేమాతర గీతాన్ని ఆలపింపజేశారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వందేమాతర గేయం భారతీయులందరికీ స్ఫూర్తినిచ్చిన గేయమని 1875లో బంకించంద్ర చటర్జీ దీని రాశాడని ఇప్పటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంవత్సరం పాటు కేంద్ర ప్రభుత్వము ఉత్సవాలను నిర్వహిస్తుందని ప్రతి భారతీయుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథ కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ నరేందుల శ్రీనివాస్ గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న తునికి అంజన్న ఆర్ఎస్ఎస్ వీరన్న బొందుకూరి శ్రీనివాస్ గీత విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మరియు వారి ఉపాధ్యాయ బృందం ,అశోక్ రావు వద్దినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కిరణ్ కుమార్ ( జడ్జి)గారి అమ్మ నాగేశ్వరమ్మ పేరుతో మామిడి మొక్కను నాటారు!

**హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.......**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 27



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనిగాపురం సుబ్రమణ్యస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా సుబ్రమణ్య స్వామి దేవాలయం దాత శ్రీ. అనిల్ కిరణ్ కుమార్ జడ్జి అమ్మ ఈ మధ్యకాలంలోనే చనిపోయారు వారి జ్ఞాపకార్థంగా ఆలయ ఆవరణంలో ఒక మామిడి మొక్కను నాటారు.

**ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతూ........**

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపుతో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నిరంతరంగా అమ్మల పేరుతో మొక్కలు నాటించడం చాలా మంచి కార్యక్రమని అన్నారు.అలాగే మా అమ్మ పేరుతో మొక్కను నటించడం చాలా ఆనందంగా ఉందని ఎందుకంటే మా అమ్మ ఈ మొక్కలో జీవించి ఉంటారని మీరు కూడా మీ అమ్మల పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ కోసం మీ వంతు కృషి చేసిన వాళ్ళు అవుతారని తెలిపారు. అనంతరం వన ప్రేమికుడు దైద వెంకన్నను అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ చైర్మన్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జన్నారం మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ శ్రీనివాస్**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 27





జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం జన్నారంలోని పొన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషలను పొనకల్ పట్టణ కేంద్రానికి పొన్కల్, ధర్మారం, జన్నారం గ్రామాలకు చెందిన పలువురు తరలివచ్చారు. వారు అధికారులను అడిగి వివరాలు తెలుసుకొని నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. జన్నారం మండలంలో నామినేషన్ల కేంద్రాన్ని ఆర్డీఓ శ్రీనివాస్ జన్నారం ఎస్సై అనూష నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.లింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు: ఎస్సై అనూష జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో ఆశావహులు నామినేషన్లు సమర్పించడానికి కేంద్రాలకు తరలివస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని కేంద్రాల వద్ద పోలీసులను నియమించామని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరిగిన తక్షణమే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**•నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**





**ఎల్కతుర్తి నవంబర్ 27,(జనసముద్రం):** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ ల స్వీకరణ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలు అయిన ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో క్లస్టర్ల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించారు.ఎల్కతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం( క్లస్టర్) నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎల్కతుర్తి, బావుపేట, ఆరెపల్లి గ్రామాలు, దామెర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ నామినేషనన్ల స్వీకరణ కేంద్రం వద్ద దామెర, చింతలపల్లి, ఇందిరా నగర్ గ్రామాలు, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద గోపాల్ పూర్, కోతుల నడుమ, శాంతి నగర్, వల్బాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.

నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఎలక్షన్ నోటీస్, ఓటర్ల జాబితా, హెల్ప్ డెస్క్లను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీ సీ నోడల్ ఆఫీసర్ ఆత్మారాం, జడ్పీ సీఈవో రవి, ఎల్కతుర్తి తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 27,28, 29 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. ఈనెల 29న నామినేషన్ల దాఖలుకు ఆఖరి గడువు. 30వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ, డిసెంబర్ మూడో తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఇదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా, డిసెంబర్ 11న ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు, డిసెంబర్ 11 తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు, సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికైన అభ్యర్థుల ప్రకటన ఉంటుంది.

### గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మీడియాతో కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ

హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నేడు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలు, 1986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడత మండలాల్లో క్లస్టర్ల వారిగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 24 క్లస్టర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 74 క్లస్టర్లు ఉన్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో స్టాటిక్ సర్వేలెన్సు టీమ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల హోర్డింగ్ లు, బ్యానర్లు, గోడ ప్రతులు, రాతలు ఉండకూడదని, ప్రైవేట్ స్థలాల్లో ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఉండవని అన్నారు. ఎన్నికల రోజునే వార్డు మెంబర్, సర్పంచుల ఓట్ల కౌంటింగ్ ఉంటుందని, కౌంటింగ్ తదుపరి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక తర్వాతి రోజు ఉంటుందన్నారు. 210 గ్రామపంచాయతీలలో 52 గ్రామపంచాయతీలను సమస్యాత్మక జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అదనంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినినవంబర్ 27:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్ధం జిల్లా ఎస్పీ




**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్27**

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

ఎన్నికల వేళ సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేయాలి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో పంచాయితి ఎన్నికలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించి ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు

ఎన్నికల నియమావళికి విరుద్దంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం నగదు ఉచితల పంపిణీపై నిఘా ఉంచుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి తనిఖిలు చేపట్టాలని ఆదేశించారు

## రైతుల ఖాతాలలో వరిధాన్యం నగదు జమ

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 27: మంచిర్యాల**

జిల్లాలో 2025-26 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించిన రైతుల వివరాలు ఆన్ లైన్ చేసిన వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం జిల్లాలోని ఇటిక్యాలలో మెప్మా ఆధ్వర్యంలో, గుల్లకోటలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## భద్రాచలం సర్పంచ్ గా నామినేషన్ వేసిన బిఆర్ఎస్ నేత శ్రీ మానె

**జన సముద్రం న్యూస్ నవంబర్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా దివ్య క్షేత్రం భద్రాచలం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ టిఆర్ఎస్ లీడర్ ఆదివాసినేత శ్రీ మానె. రామకృష్ణ గురువారం పార్టీ మండల నాయకులతో కలిసి సర్పంచిగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం సప్తమి గురువారం మంచి రోజు కావడంతో నామినేషన్ల తొలి రోజున రామకృష్ణ రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది.

## బాబురావు సేవలు చిరస్మరణీం ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**-మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి భద్రారెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.27)** ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్సీ నగర్ నివాసి బిఆర్ఎస్ నాయకులు జి.బాబురావు సేవలు చిరస్మరణీయమని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర చామకూర భద్రారెడ్డి అన్నారు.ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన జి.బాబురావు సంతాప సభ గురువారం ఎన్ఎఫ్సి నగర్ లో జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారంతోపాటు బిఆర్ఎస్ లో క్రియాశీలకంగా పనిచేసిన బాబురావు ఆకస్మిక మృతి తమను తీవ్రంగా కలిచి వేసిందన్నారు.బాబురావు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని,వారి పిల్లలకు తమ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.బాబురావు పిల్లల ఉన్నత విద్య కోసం అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.అంతకుముందు భద్రారెడ్డి బాబురావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,నర్సింగరావు,గోపాల్ రెడ్డి,బిక్షపతి గౌడ్,లింగస్వామి,చంద్రశేఖర్,జంపాల రమేష్,సీనియర్ జర్నలిస్ట్ పిట్టల శ్రీశైలం,మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావుతో పాటు బాబురావు సోదరుడు మల్లేశం,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా రాచకొండ ప్రశాంత్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 27**



జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన రాచకొండ ప్రశాంత్ ను నిర్మల్ జిల్లా స్కౌట్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా నియమిస్తూ బుధవారం నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి విషయాన్ని తెలంగాణ స్టేట్ స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపినారు. జన్నారం మండల వాసి నిర్మల్ జిల్లాకి ఎస్ జీ ఓ కమిషనర్ గా నియమించబడినందుకు రాచకొండ ప్రశాంత్ కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఘట్కేసర్ పట్టణంలో తీరనున్న మంచినీటి కష్టాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.27)**



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ ని కలిసి ఘట్కేసర్ లోని (హీల్యాండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) బ్రూక్ బాండ్ వ్యాలీలోని బావి నుండి తాగు నీటి కోసం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విజ్ఞప్తి మేరకు (హీల్యాండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) మేనేజింగ్ డైరెక్టర్ పైళ్ల వనిత ఘట్కేసర్ మున్సిపాలిటీకి బావి నుండి నీరు వాడడానికి అనుమతినిచ్చిన లెటర్ ని మాజీ ఎంపీపీ ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ రాజేష్ కి అందించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఘట్కేసర్ పట్టణంలో ప్రజలు పడుతున్న మంచి నీటి కష్టాలను అధికమించడానికి ఒక మంచి అవకాశానిచ్చిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,నాయకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరవెల్లి దేవస్థాన కమిటీ సభ్యుడు మెరుగు నరేష్ గౌడ్ ను సన్మానించిన ముల్లి పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.27)**




జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ సభ్యుడుగా ఘట్కేసర్ పట్టణానికి చెందిన మెరుగు నరేష్ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.12 మంది సభ్యులతో కూడిన కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయ కమిటీ డిసెంబర్ 10వ తేదీ నుంచి 2026 మార్చి 21 వరకు కొనసాగుతారు.నరేష్ గౌడ్ కీసర శ్రీభవాని రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆలయ బోర్డు సభ్యుడిగా 2 సార్లు పని చేశారు.కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యుడిగా నియామకమైన సందర్భంగా నరేష్ గౌడ్ కు ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మరియు ఆయా రాజకీయ పార్టీల నాయకులు,బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

# 8వ వార్డు రూప్ లైన్ కాలనీ లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి



**జనసముద్రంన్యూస్, మాచర్ల , నవంబర్ 27 :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 8వ వార్డు రూప్ లైన్ కాలనీకి వెళ్ళే దారిలో ఒక సైడ్ అపార్ట్మెంట్ మెట్లు రోడ్ పై సగభాగం మీదకు కట్టడం వలన ట్రాఫిక్ జామ్ ఎక్కువగా ఉంటుంది. ఈ అపార్ట్ మెంట్ వైసీపీ పార్టీ కి చెందిన ముఖ్య నాయకుడు ఉప్పలపాడు జానీ ది కావటం గమనార్హం. దీంతో అటువైపు రావటానికి, వెళ్ళటానికి ట్రాఫిక్ జామ్ కావటంతో ఇబ్బందిగా ఉంటుంది. కావున ఈ సమస్య ని ఎలాగైనా పరిష్కరించ వలసినదిగా మాచర్ల మున్సిపల్ కమీషనర్ ధూళిపాళ్ల వేణుబాబునిమరియుఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని రాజారత్నం, కాలనీవాసులు వేడుకొనుచున్నారు.

# జార?ండ్ యువకుడు ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 27:**
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలంలో జార?ండ్ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన గురువారం జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం.. జార?ండ్ రాష్ట్రం, హుస్సేన్ బాద్ జిల్లా, జామియా గ్రామానికి చెందిన రాంప్రీత్ వార్ కొడుకు మోతిరావ్ వార్ (23) రాజంపేటకు చెందిన సెంట్రింగ్ మేస్త్రి శ్రీనివాసులు మండలంలోని పోతబోలు దగ్గర కొత్త బిల్డింగ్ సెంట్రింగ్ పని చేస్తున్నాడు. అతని దగ్గర కూలి పని చేసే మోతిరాజ్ వార్ కు ఏం కష్టం వచ్చిందో ఏమో..? రాత్రి పోతబోలు కురవపల్లి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

# మహిళలకు ఫ్రీ (ఉచిత) బస్సు అమలు నుంచి – స్కూల్, కాలేజీ ల వద్ద బస్సులు ఆపటంలేదు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (నిమ్మనపల్లి), నవంబర్ 27:-**
నిమ్మనపల్లి జూనియర్ కళాశాల మరియు నిమ్మనపల్లి మోడల్ స్కూల్లో గ్రామీణా ప్రాంతాలు అయినా అటు బాలేపల్లి ఇటు మదనపల్లి వరకు వున్న పల్లెటూరు విద్యార్థులు చాలామంది బస్సు పాస్ లతో ప్రయాణం చేస్తున్నారు, అయితే మహిళలకు ఫ్రీ (ఉచిత ) బస్సు అమలు నుంచి ఉదయం సాయంత్రం లలో స్కూల్, జూనియర్ కాలేజీ వద్ద ఏ. పి. యస్, ఆర్. టి. సి. బస్సెస్ అపి విద్యార్థులని ఎక్కించుకోవటం లేదు. సాయంత్రం సమయాలలో ఇల్లు చేరుకోవాటానికి విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్య పై మదనపల్లి 2డిపో మేనేజర్ కు విద్యార్థుల తల్లి తండ్రులు పలు మార్లు విన్నవించినా డ్రైవర్స్ మాత్రమే బస్సు ఆపటం లేదు. ఎందుకు ఆపటం లేదు అని డ్రైవర్ కండక్టర్ ని అడిగితే ఫ్రీ బస్సు వల్ల ప్రయాణికుల రద్దీ ఎక్కువ అనే సమాధానం చెబుతున్నారు. ఈ విషయమై జనసముద్రం మదనపల్లి రిపోర్టర్ మదనపల్లి 2 డిపో మేనేజర్ గారికి ఫోటోలతో సహా కంప్లైంట్ ఇచ్చినప్పటికీ డ్రైవర్లు మాత్రం బస్సులు కళాశాల మరియు మోడల్ స్కూల్ వద్ద ఆపటం లేదు. ఈ వర్షాకాలం మరియు సాయంత్రం వేళలో విద్యార్థులు ఇల్లు చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డ్రైవర్ కండక్టర్లపై చర్యలు తీసుకుని కళాశాల, మోడల్ స్కూల్స్ వద్ద బస్సులు ఆపి విద్యార్థులను అటు ఉదయం కళాశాలకు సాయంత్రం ఇల్లు చేరవేయాల్సిందిగా కోరుచున్నారు.

# కష్టపడి పని చేసే వారికి పార్టీ ఎల్లవేళలా గుర్తిస్తుంది మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
కష్టపడి పనిచేసే వారికే తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గుర్తించి పదవులు ఇస్తుందని లక్కిరెడ్డిపల్లె మండల అధ్యక్షుడుగా ఎన్నికైన యనమల మదన్ మోహన్ తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన మండల కమిటీ సభ్యులకు మరియు నూతనంగా ఏర్పడిన క్లస్టర్, కో కన్వీనర్లు,యూనిట్, బూత్ ఇంచార్జ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులు ఉంటారని అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించాలని మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కోసం పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నూతనంగా ఏర్పడిన మండల కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబులేష్, పకీరయ్య, కిరణ్, కావలి ఆంజనేయులు మహమ్మద్,మల్లి, నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కేసరపల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో యార్లగడ్డ దంపతులు







**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**
గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరంఎమ్మెల్యే వెంకట్రావు దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో దాసాంజనేయ స్వామి, విఘ్నేశ్వరుని విగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు.ఉదయంఆలయానికి వచ్చిన వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు ఇరువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న హెూమం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి సమర్పించారు.


ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి దైవానుగ్రహం తోడు కావాలని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దైవాన్ని కోరుకున్నట్లు చెప్పారు.

విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న యార్లగడ్డ దంపతులను వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం శివ కళ్యాణం జరిపి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి నాయకులు జాస్తి విజయభాషణ కుమార్(బుజ్జి), ఎం వి ఎల్ ప్రసాద్, మూల్పూరి మాధవన్, అన్నే హరికృష్ణ, కోసూరు వెంకటేష్, అన్నే అంజిబాబు, ఎస్.రామకృష్ణ, శేషు, తదితర కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది

- ఒంటిమిట్ట మండలంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన
- రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్
- చమర్తి జగన్ మోహన్ రాజు





**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, నవంబర్ 27:**
ఒంటిమిట్ట అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, మొన్నటి జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు ఆదరించినట్లుగానే రాబోయే అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

ఒంటిమిట్టలో గురువారం తెలుగు తమ్ముళ్ళతో కలిసి అట్టహాసంగా నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్నిచమర్తిజగన్మోహన్‌రాజుప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆనాడు కీర్తిశేషులు ఎన్టీ రామారావు గారు 1983లో పార్టీ స్థాపించినప్పుడు సమాజమే దేవాలయం పార్టీకి కార్యకర్తలేబలంఅనే నినాదంతో పార్టీని స్థాపించారు. నేడుఅదే స్ఫూర్తితో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని అలాగే ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అంతేకాకుండా రాజంపేట నియోజకవర్గంలో 6 మండలకేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహా రెడ్డి, జడ్పిటిస ముద్దుకృష్ణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కరెంటు రమణ, బొబ్బిలిరాయుడు, ఆలూరివెంకటసుబ్బయ్య, కట్టాసుబ్బరాయుడు,సాలాబాద్ బుజ్జి, ఎంవి రమణ, టి ఈశ్వరయ్య, జి శ్రీనివాసరెడ్డి, మౌలాలి, నరసింహులు, సురేష్ రాజు, రాజశేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆకాశమంత అభివృద్ధే లక్ష్యం..!

- వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తయ్యే వరకు విశ్రమించను..!
- అరాచకం ఎక్కడైతే రాజ్యమేలుతుందో అక్కడ అభివృద్ధి శూన్యం..!
- తెలంగాణ లిక్కర్ దందాపై ఉక్కుపాదం మోపుతాం..!
- ఇన్నర్ బైపాస్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**జనసముద్రంన్యూస్, మాచర్ల , నవంబర్ 27:**
ఆకాశమంతా అభివృద్ధే లక్ష్యంగా ఏపీ లో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నరసరావుపేట ఎంపీ లావుశ్రీకృష్ణదేవరాయలు ఉద్ఘాటించారు. గురువారం మాచర్ల పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ప్రధాన ద్వారం ముందు భాగంలో మాచర్ల, రెంటచింతల, గురజాల పట్టణాలకు సంబంధించిన ఇన్నర్ బైపాస్ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ఇద్దరూ కలిసి భూమిపూజ చేశారు.

రూ.54.09 కోట్ల నిధులతో నిర్మించనున్న ఈ రోడ్లకు శంకుస్థాపన చేసి.., శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏడాదిన్నర కూటమి పాలనా కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో అమలు చేస్తున్న అనేక అభివృద్ధి పనులు, ఇచ్చిన హామీ మేరకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరించారు. పార్లమెంట్ పరిధిలో శరవేగంగా జరుగుతున్నఅభివృద్ధికిప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఉన్నతంగా పుంజుకుంటేనే ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పార్లమెంటు పరిధిలో ఇప్పటికే వేల కోట్లతో దాదాపు 231 కిలోమీటర్ల మేరకు నూతన హైవే రోడ్లను నిర్మించుకున్నామని వివరించారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేసే వరకు విశ్రమించేది లేదన్నారు.

త్వరలో అన్ని అనుమతులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని ముగించుకుని పనులను పరుగులు పెట్టిస్తామని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 124 కోట్లతో అమృత్ పథకాల పనులకు త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.

**అరాచకం రాజ్యమేలితే.. అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

ప్రాంతీయంగా అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్ధాంతానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఒక ప్రశాంత వాతావరణంలోఅభివృద్ధి పరుగులు పెడుతోందని.., ఆ ప్రశాంతతను పాడు చేసేందుకే వైసీపీ అలజడులు సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన15ఏళ్లుగామాచర్లఅభివృద్ధికిఆమడదూరంలో ఉందన్నారు. మున్సిపాలిటి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన రూ.50 కోట్ల నిధుల హామీ కార్యరూపం దాల్చిందన్నారు. పట్టణ చరిత్రలో రూ. 54.09 కోట్లతో రోడ్ల విస్తరణ జరగటం గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ లిక్కర్ ను మాచర్ల కు తీసుకొచ్చి అమ్మకాలు జరిపి.., ఆదాయానికి గండికొడుతున్న ఏ ఒక్క వైసీపీ అక్రమార్కులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఆర్ అండ్ బీ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించిన సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఎన్ఎస్సెస్




**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్28**
పౌరులురాజ్యాంగహక్కులు–కర్తవ్యాల్సపై అవగాహన కలిగించుకోవాలంటూ పిలుపు 26-11-2025 ఎ గ్నానపురం, విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (A), విశాఖపట్నం ఎన్ఎస్సెస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నవంబర్ 26న గౌరవప్రదంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా ఎన్ఎస్సెస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మణిక్య కుమారి గారి నేతృత్వంలో కాన్వెంట్ జంక్షన్ వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులు సమూహంగా భారత రాజ్యాంగ ప్రీయాంబుల్.ను పఠిస్తూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలనునిలబెట్టుకోవాల్సినబాధ్యతనుపునరుద్ఘాటించారు. భారత రాజ్యాంగ శిల్పి డా. అంబేద్కర్ ను స్మరించుకుంటూ "రాజ్యాంగకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ జయహెూ" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ ఎన్ఎస్సెస్ యూనిట్ చేసిన ప్రయత్నాలను అభినందించారు. స్వచ్ఛతఅవగాహనర్యాలీ. ప్రస్తుత ఎన్ఎస్సెస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా, చివరి రోజు ఎన్ఎస్సెస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. మణిక్య కుమారి గారి సమన్వయంతో జీవీఎంసీ పారిశుధ్య శాఖ సహకారంతో స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పారిశుధ్య ఇన్స్పెక్టర్ మరియు పారిశుధ్య కార్యదర్శి ప్రజలకు మరియు విద్యార్థులకు చెత్త వర్గీకరణ పై వివరణ ఇచ్చారు

పచ్చ బుట్ట: తడి చెత్త, నీలి బుట్ట: పొడి చెత్త, ఎరుపు బుట్ట: హానికర చెత్త అని వివరించారు.

అలాగే నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమల పెరుగుదలను అరికట్టాలని, డెంగ్యూ మరియు మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు శుభ్రత అత్యంత ముఖ్యమని సూచించారు.

తరువాత ఎన్ఎస్సెస్ వాలంటీర్లు జీవీఎంసీ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి, చెత్తను కాలువల్లో వేయకూడదని, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ వార్డు నంబర్ 41 కార్పొరేటర్ కార్యాలయం నుండి ప్రారంభమై జ్ఞానపురం వీధుల గుండా సాగి జీవీఎంసీ జోనల్ కార్యాలయం దగ్గర ముగిసింది.

ఈ కార్యక్రమంలో భవాని, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించండి. యనమల మదన్మోహన్.




**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ మండల తహసిల్దార్ యన్.క్రాంతి కుమార్ ను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ అవకతవకలను రెవిన్యూ రికార్డులను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ప్రజలు భూ సమస్య పరిష్కరించేందుకు ఎంతో ఆశగా రెవెన్యూ కార్యాలయాలకు వస్తారని కావున వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని తెలియజేశారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు చాలా జరిగాయని భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర రవాణా, యువజన & క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిప్రత్యేకంగాచర్యలు తీసుకుంటున్నారని కావున రైతులకు శాశ్వతంగా భూ సమస్యలు లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగేలా వ్యవహరించి వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్. ఐ.రాజష్ మరియు విఆర్వోలు, విలేజ్ సర్వేర్లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, మల్లీ, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, శంకర,రాజంపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు రమ్య రాయల్ ,శివ మోహన్ నాయుడు, రజాక్, వెంకటరమణ, వరప్రసాద్, ఆర్కే హేమంత్, వెంకీ, బోనాల ధన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ఎస్ఐ ని వీఆర్ కు పంపిన ఉన్నతాధికారులు!



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, నవంబర్ 27:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న షేక్ సమందర్ వలి ని ఉన్నతాధికారులు విఆర్ కు పంపారు. సివిల్ పంచాయతీలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారనే ఆరోపణలతో ఈ చర్య తీసుకున్నారు. కండ్లకుంట గ్రామానికి చెందిన వైసీపి నాయకుడు పొనుగోటి నాగిరెడ్డి పై దాడి చేసి, అక్రమ కేసు బనాయించారని దీనిపై బాధితుడు హైకోర్టును ఆశ్రయించడంతో ఎస్సై ని మందలించటం జరిగింది. పలువురు పై అక్రమ కేసులు బనాయించడంతో వారు కూడా కోర్టులో ప్రైవేటు కేసులు వేశారు.

# వెంకటేశ్వర స్వామికి గోమాతను వితరణ చేసిన యనమల విశ్వనాథ్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి యనమల విశ్వనాథ్ తన ఇంట పెరిగిన గోమాతను , గోవిందుడికి మొక్కుబడిగా స్వామివారి పూజకై ఆలయ ధర్మకర్త అయిన కడియాల వెంకట సూర్య ప్రసాద్ కు తన కుమారులతో కలసి సతీ సమేతంగా అప్పగించాడు విశ్వనాథ్ మాట్లాడుతూ గోమాత హిందూ ధర్మంలో దైవంతో సమానమని ప్రపంచంలో ఏ జీవి కూడా ఆక్సిజన్ తీసుకొని ఆక్సిజన్ ను వదలదని గోమాత మాత్రమే మానవాళికి అవసరమైన ఆక్సిజన్ అందిస్తుందని తెలియజేశాడు గోమాతను పెంచుకోవడం ద్వారా మానవుడు పాలు తాగడం ద్వారా తెలివితోపాటు తన ఇంటిల్లిపాది ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నాడు అందువలన ప్రతి ఒక్కరు గోమాతను పెంచుకోవడంతో పాటు పూజించాలని తెలియజేశాడు ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని మీరు కాపాడితే ఆ ధర్మం మిమ్మల్ని కాపాడుతుంది అని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 42వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా సత్తి లక్ష్మణరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు చేతులు మీదగా స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రి దుర్గారెడ్డి,నవంబర్:27**





తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.
42వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా సత్తి లక్ష్మణరెడ్డి శ్రీమతిసుబ్బలక్ష్మిదంపతులు,వీరెడ్డిశ్రీమతి నాగశ్రీ దంపతులు,అనిల్ కుమార్ లక్ష్మణ్ రెడ్డి శ్రీమతి కావ్యాలేఖ దంపతులు,అనిక్ మిహోరా,రామాకృష్ణారెడ్డి శ్రీమతి శ్రావ్య దంపతులు,వెంకటరెడ్డి శ్రీమతిజ్యోతిదంపతులు, సుస్మిత,మరియు వారికుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ శ్రీకారం

**- నూతన అధ్యక్షులు గా ఎన్నికైన పెండ్యాల విజయకుమార్, పాలక వర్గ సభ్యులు కలువ సోమ శేఖర్, కుమార్ లకు శు భాకాంక్షలు తెలిపిన గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీఅధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జిల్ న్యూస్
నవంబర్ 28 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణం లో ఆర్య వైశ్య ఉత్సవ మండపం నందు జరిగిన ఆర్య వైశ్య సంఘ కొత్త కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలోపాల్గొని ,నూతన బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్, పాలకవర్గ సభ్యులు కలువ సోమ శేఖర్, కుమార్ లకు కలియుగ ప్రత్యక్ష దైవంశ్రీ వెంకటేశ్వర స్వామి వారిపటాలనుఅందించి,శు భాకాంక్షలు తెలిపిన గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి...



ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, వైఎస్ఆర్సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ శనిశెట్టి నవీన్, మేడా వెంకట సుబ్బయ్య,వాకచర్ల సత్య నారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగించడం కాంగ్రెస్ పార్టీ హర్షిస్తుంది



**దర్శి నవంబర్ 27 జనసముద్రం :**
కైపు వెంకటకృష్ణారెడ్డి ,రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గం ఇన్చార్జి ఒక ప్రకటన చేశారు
దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగించడం కాంగ్రెస్ పార్టీ హర్షిస్తుంది దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కష్టమే నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగించడం కానీ ఒకటి మిస్ అయింది
ప్రజలు గుర్తుంచుకోవాలి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అధికారులకి అర్జీల సంతకాల సేకరణ కృషి ఫలితమే
దొనకొండ మండలం మరియు కురిచేడు మండలం ప్రజలు అభిప్రాయాలు తీసుకోకుండా మీ ఇష్టం వచ్చినట్టు నిర్ణయాలు తీసుకోవడం తగదు
త్యాగాలన్నీ దర్శి నియోజకవర్గ ప్రజలు చేయాలి ఫలితాలు పక్కా నియోజకవర్గం లో తీసుకోవడం ఇది ఎంతవరకు న్యాయం, రెవిన్యూ డివిజన్ దర్శి నియోజకవర్గం పనికి రాదా
అద్దంకి నియోజకవర్గంలో ఉన్నది ఏంటి దర్శి నియోజకవర్గంలో లేనిదేంటి
పక్క నియోజకవర్గంలో ఉన్న మంత్రిగారు గొట్టిపాటి రవి గారికి అర్థం కావట్లేదు దర్శి నియోజకవర్గంలో ప్రజలు తిరగబడితే పరిణామాలు ఎలా ఉంటాయో
దొనకొండ మండలం కురిచేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో రేపు, ఎల్లుండి ముఖ్య సమావేశాలు నిర్వహించి తదుపరి కార్యచరణ తెలియజేస్తాము
నియోజకవర్గ విషయంలో త్యాగం చేసిన దర్శి నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ ఇయ్యాలి లేదా అన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వచ్చి మనకు రావాల్సిన హక్కుల కోసం పోరాడాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది

# విజయవంతంగా ముగిసిన సెంట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,
విశాఖపట్నం,నవంబర్28,**
విశాఖపట్నంలోని సెంట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఆటోనమస్) ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నవంబర్ 20 నుండి 26 వరకు 7-రోజుల ప్రత్యేక శిబిరం సెబాస్టియన్ కాలనీ మరియు జ్ఞానపురం దత్తత గ్రామాల్లో జయప్రదంగా నిర్వహించబడింది. ఈ శిబిరం యువజన వ్యవహారాల మరియు క్రీడాశాఖ, భారత ప్రభుత్వం ద్వారా, ఏపీ రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి డా. ఎం. సుధాకర్ మరియు ఎన్ ఎస్ ఎస్ రీజినల్ డైరెక్టర్,హైదరాబాద్- శ్రీ కె. రామకృష్ణ, హైదరాబాద్ పర్యవేక్షణలో జరిగింది.
కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారి నాయకత్వంలో 49 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శిబిరం ముగింపు వేడుకకు జీవీఎంసీ జోన్-5 జోనల్ కమిషనర్ శ్రీ బి. రాము ముఖ్య అతిథిగా, 41వ వార్డు టిడిపి అధ్యక్షుడు శ్రీ ఐ. మధు బాబు, 41వ వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ కె. శ్రీధర్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు.
ముగింపు సమావేశంలో మాట్లాడిన డా. మాణిక్య కుమారి, శిబిరం సందర్భంగా నిర్వహించిన ప్రధాన కార్యకలాపాలను వివరించారు:
గృహాలవారీగాఆరోగ్యమరియుపర్యావరణసమస్యలపై సర్వే, మెడికోవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత








బహుళ వైద్య శిబిరం, పుష్పగిరి హాస్పిటల్ ద్వారా ఉచిత కంటి పరీక్ష & చికిత్సా శిబిరం, ఇన్వోడెంట్ ఇంటర్నేషనల్ డెంటల్ కేర్ ద్వారా ఉచిత దంత వైద్య శిబిరం, రోటరీ బ్లడ్ బ్యాంక్ తో కలసి స్వచ్ఛంద రక్తదాన శిబిరం, మహిళల కోసం నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం, జీవీఎంసీ శానిటరీ శాఖతో కలిసి స్వచ్ఛత మరియు పర్యావరణ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.
ప్రతి రోజు శిబిర నివేదికలను రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొ. సింహాచలం కు పంపించారు.స్థానిక ప్రజలు, మహిళలు, అధికారులు మరియు నేతలు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అందించిన సేవలను, ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు వాలంటీర్ల కృషిని ప్రశంసించారు. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు జోష్నా మరియు హసిని క్లాసికల్ ఫ్యూజన్ నృత్యం ప్రదర్శించగా, ఎన్వీవీఎస్ లక్ష్మీ ప్రసన్న వాలెడిక్టరీ సెషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. మాణిక్య కుమారి మరియు విద్యార్థి నాయకురాలు లక్ష్మీ ప్రసన్న ను వార్డ్ అధ్యక్షుడు సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ మరియు 41వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కొడిగుడ్ల పూర్ణిమ శిబిర నిర్వహణకు అవసరమైన పూర్తి సహకారం అందించారు.
అంతేకాక,శ్రీ కుమార్, డా. నాగరాజు, డా. మౌనికా, డా. లావణ్య, డా. భగ్యరాజు, ఎంఎస్ఎల్ రాజు, డా. అశోక్ కుమార్, డా. మురళీధర్, ఆన్కాలజిస్ట్ డా. ఆర్. లావణ్య లాంటి వైద్యులు ఉచిత వైద్య శిబిరాల్లో తమ విలువైన సేవలను అందించారు. సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టండి : యార్లగడ్డ

## ఎన్.హెచ్ పిడి కి యార్లగడ్డ విజ్ఞప్తి



**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**
చెన్నై- కోల్ కత్తా జాతీయ రహదారిపై గన్నవరం నియోజకవర్గం పరిధిలో నానాటికి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరారు.
ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్ కు వినతి పత్రం అందచేశారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగిందని యార్లగడ్డ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను డిమాండ్ చేసారు. 65 నెంబర్ జాతీయ రహదారి బొమ్ములూరు టోల్గేట్ నుండి గన్నవరం ఆర్టీవో చెక్పోస్ట్ వరకు ఉన్న 33 కిలోమీటర్ల పొడవునా 2024 వ సంవత్సరం 102 ప్రమాదాలు జరగగా ఈ ఏడాది ఇప్పటివరకు 84 ప్రమాదాలు జరిగాయని చెప్పారు.
ఈ33కిలోమీటర్ల పరిధిలో నే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వీరవల్లి హెచ్పి ఆయిల్ బంకు వద్ద జాతీయ రహదారి మలుపు ఉండటంతో అక్కడ అధికవేగంతో వీళ్ళే వాహనాల వేగం కంట్రోల్అవ్వక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా పెద్దావుటపల్లి ఫ్లైఓవర్ నుండి ఆర్టీవో చెక్పోస్ట్వరకురోడ్ప్రమాదాలు ఎక్కువగా జరగడంతో పాటు ప్రాణ నష్టం అధికంగా ఉందన్నారు.
ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో ఈ నెల 23వ తేదీ ఉదయం, రాత్రి ఒకేరోజు రెండు ప్రమాదాలు జరగటంప్రమాదాలతీవ్రతకుఅద్ధం పడుతుందన్నారు. జాతీయ రహదారిపై వాహనాల అతివేగంగా వెళ్లడం ప్రమాదాలకు ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల వద్ద, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో వేగ నియంత్రణసూచికలుఏర్పాటుచేయాలనిసూచించారు . హనుమాన్ జంక్షన్ నుండి విజయవాడ వచ్చే వైపు పెద్దావుటపల్లి నుండి ఆర్టీవో చెక్పోస్ట్ వరకు జాతీయ రహదారి 1075 కిలోమీటర్ల నుండి 1077 కిలోమీటర్ల వరకు ' వై ' ఆకారంలో ఫ్లైఓవర్ నిర్మిస్తే ప్రమాదాలునివారణకు వీలుంటుందని వివరించారు. చిన్న వటపల్లి బైపాస్ ప్రారంభంలో రహదారి అనుసంధానం పూర్తి చేయాలని, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను ఆర్టీవో చెక్పోస్ట్ వరకు రానీయకుండాముందుగానేమళ్లించాలనిసూచించారు అదేవిధంగా జాతీయ రహదారి పై పాఠశాలలు ఉన్న చోట్ల వాహనాల వేగ నియంత్రణకు మూవింగ్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, సర్వీస్ రోడ్లు ప్రారంభంలో క్యాట్ ఐ లు, రేడియం స్టిక్కర్లు, బ్లింకింగ్ రెడ్ లైట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సర్వీస్ రోడ్లు ప్రారంభం అయ్యే చోట్ల వాహన దారులకు కనిపించేలా సూచికలు ఏర్పాటు చేయాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేసారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
రైతు సంక్షేమ ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతు రైతు పక్షపాతిగా ఉంటుందని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనుముల మదన్ మోహన్ తెలిపారు. గురువారం నాడు మద్దిరేవుల గ్రామం బూడిదగుంటపల్లెలో రైతన్న- మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి రైతును వ్యక్తిగతంగా కలుసుకొని వారి సమస్యలను అభిప్రాయాలను తెలుసుకున్నారు.
కూటమి ప్రభుత్వంలో రైతులుకు అందిస్తున్న సబ్సిడీ మరియు వ్యవసాయ పథకాలను రైతులకు వివరించి సూపర్ సిక్స్ హామీల్లో ఇచ్చిన ప్రతి పథకం రైతులకు అందజేస్తున్నామని అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ప్రతి ఒక్క రైతుకి14,000ఇచ్చామని ప్రతి హామీని నెరవేర్చారని ఆ ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మరియు మన రాష్ట్ర రవాణా,యువజన& క్రీడా శాఖ మంత్రివర్యులు



మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా వెలుఘల్లు ప్రాజెక్టు నుండి ప్రతి ఒక్క చెరువు నీటితో పుష్కలంగా నింపుతామని తెలిపారని ఇప్పుడు మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి నీటిని సరఫరాచేసి రైతులు మొహాలలో ఆనందం చూశారని



తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ.వో రాజకుమారి, హెచ్. ఓ సింధూరి, వ్యవసాయ అధికారులు,సచివాలయ సిబ్బంది సోడి వెంకటేశ్వర్లు, పకీరయ్య, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు,కావలి ఆంజనేయులు, రామచంద్ర, కావలి కిరణ్,వట్టికాలరమణ, మల్లీ, రమ్య రాయల్, సుజాత, రైతులుమరియుమద్దిరేవులగ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగాఆవుల మారెమ్మ గోవర్ధనగిరి గుడికి భూమి పూజ

## ఒంటిమిట్ట కోదండ రామాలయం దీటుగా ఆవుల మారెమ్మ గుడి అభివృద్ధి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 27:**
ఒంటిమిట్ట మండలం కొండమాచ పల్లె గ్రామ సమీపంలో ఆవుల మారమ్మ గోవర్ధనగిరి గుడికి గురువారం శాస్త్రోత్తంగా నిర్వహించారు.
వెంకటేశ్వర స్వామిగుడి పీఠాధిపతి శ్రీశ్రీ గోవింద రామాచార్యులు ఒంటిమిట్ట కోదండ రామాలయం అర్చకులు వీణ రాఘవాచారి మనోజ్ కుమార్ వేదమంత్రాలు మధ్య భూమి పూజ నిర్వహించారు.



ఈ సందర్భంగా శ్రీ శ్రీ గోవింద రామాచార్యులు మాట్లాడుతూ ఒంటిమిట్ట రామాలయానికి దీటుగా ఆవులమారెమ్మగోవర్ధనగిరిఅభివృద్ధిచెందుతుందన్నారు హిందువులంతా ఆవులు మారెమ్మ గుడిని సందర్శించడం ద్వారా ఆవులు మారెమ్మ గుట్ట గుడి మహా పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు
ఈ కార్యక్రమంలో ఆవులు మారెమ్మ గుడి పెన్సిల



లక్ష్మీనరసింహ గోశాల ట్రస్ట్ చైర్మన్ రేపూరి వెంకట నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దుంపల రమణారెడ్డి, అశోక్ శ్రీనివాస్ రెడ్డి, సింగర్ భగీరథ ఆలూరికిషోర్ మాజీ సర్పంచ్ శ్రీహరి తెలుగు యువత అధ్యక్షులు వెంకటరమణ వేణు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి వేణు డాక్టర్ శివకుమార్ టిడిపి నాయకులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు

# భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీలలెక్కింపులు.






**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్ .27.**

గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీభీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మ్రొక్కుబడుల హుండీలను దేవాదాయ శాఖ పై అధికారుల ఉత్తర్వుల మేరకు గుడివాడ దేవాదాయ శాఖ తనిఖీదారు శ్రీ ఉయ్యూరు సుధాకర్ గారి పర్యవేక్షణలో ఆలయకార్యనిర్వహణఅధికారి కందుల వేణుగోపాలరావు గారి ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ పట్టపు చిన్న గారు మరియు కమిటీ సభ్యుల సమక్షంలో సుమారు నాలుగు నెలల 17 రోజులు కాలమునకు తెరచి లెక్కించగా 3,85,082/- అక్షరాలా మూడు లక్షల యనబై ఐదు వేల యనబై రెండు రూపాయలు నగదు రూపంలోఆదాయముగావచ్చినదిఅనికార్యనిర్వాహణాధికారి తెలియజేసినారు.

ఈ లెక్కింపు కార్యక్రమంలో కోలాట భజన సమాజం సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మండల తెలుగు యువత అధ్యక్షుడును ఆశీర్వదించిన టిడిపి నేతలు.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా నవంబర్ 27 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల మండలం వెంకట కృష్ణ పురం లో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిలుకూరి సుబ్రహ్మణ్యం కుమారుడు ద్వారకాతిరుమల మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు చిలుకూరి హనుమాన్ చౌదరిని బుధవారం వివాహం సందర్భంగా వారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలోద్వారక తిరుమల మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , ఐ ఎస్ జగన్నాధపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తింటి సత్యనారాయణ , మండల తెలుగు



యువత అధ్యక్షులు పసుపులేటి వంశీ , మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరికిషోర్ ,మండల పార్టీ డాక్టర్ సేల్అధ్యక్షులుశ్రీనివాసరావు,మండల ఐటీడీపీ కార్యదర్శి చవటపల్లికుమార్ రాజా, నాయకులు తదితరులున్నారు.

# ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ని కలిసిన మాదినేటి శాంతి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 27**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని మార్కెట్ యార్డ్ లో మాచర్ల, రెంటచింతల, గురజాల పట్టణాల ఇన్నర్ బైపాస్ రోడ్డు శంకుస్థాపన లో భాగంగా మార్కెట్ యార్డ్ లో జరిగిన సభలో నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ను మాచర్ల పట్టణ మహిళా టీడీపీనాయకురాలుమాదినేటిశాంతి మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.



# మాక్ అసెంబ్లీలో ప్రతిభ కనపరిచిన ఎపిటీడబ్ల్యూఆర్ స్కూల్ విద్యార్థి-హేమంత్ సాయి.




**కొయ్యూరుజనసముద్రం న్యూస్.నవంబర్,తేది 27**

పాడేరు లో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన మాక్ అసెంబ్లీ (విద్యార్థి) పోటీల్లో కొయ్యూరు మండలానికి గర్వకారణంగా నిలిచే విజయాన్ని ఎపిటీడబ్ల్యూఆర్ బాలుర వసతి పాఠశాల 10 వ తరగతి విద్యార్థి సతవాడ హేమంత్ సాయి సాధించాడు.మండల స్థాయిలో ప్రత్యర్థులను అధిగమించి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న హేమంత్ సాయి తన ప్రతిభను చాటుకొని విజేతగా నిలిచి పాఠశాలకు ఘనత తెచ్చాడు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గుర్తింపుగా 26 నవంబర్ తేదీన కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీ పూజ, హేమంత్ సాయికి ప్రశంసాపత్రం మరియు మెడల్ అందజేశారు.ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా డీఈఓ హాజరయ్యారు.హేమంత్ సాయి సాధించిన ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. నరసింహమూర్తి,వైస్ ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయ సిబ్బంది,సహ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# రైతుఅన్న -మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల .**

ద్వారకాతిరుమల మండలం తిరుమల పాలెం లో బుధవారం ఉదయం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గారి ఆదేశాల మేరకు "రైతుఅన్న -మీ కోసం" కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 2వ విడత డబ్బుకు రైతుల ఖాతాలలో జమ చేసినందుకు రైతులను కలిసి కరపత్రాలను పంపిణీ చేసిన తిరుమలంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు ,

ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన అధికారి సత్య



ప్రసాద్ ,గ్రామ. పార్టీ కార్యదర్శి గుంపుల లక్ష్మణరావు , వార్డు సభ్యులు మధు ,హరీష్ తదితరులున్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ వేసినపూ నెం.కృష్ణ.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలంగ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచి అభ్యర్థిగా శ్రీ పూనెం కృష్ణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ల తొలిరోజైనా గురువారం అధికార ప్రతిపక్ష పార్టీ లు సమర్థిస్తున్న 12 మంది వార్డ్ మెంబర్లుగా నామినేషన్ వేసినట్లు తెలుస్తోంది.



# విజయకేతనం పుస్తకాలను పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ మరియు జెడ్పిటిసి.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు విజయకేతనం బుక్స్ పంపిణీ లో భాగంగా ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం బుక్స్ పంపిణీ చేసిన ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు మరియు జడ్పిటిసి చిగురుపల్లి శ్యాముల్ వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని తద్వారా పాఠశాలకు గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. జిల్లావ్యాప్తంగా 33,000 మంది విద్యార్థులకు ఈ విజయకేతనం పుస్తకాలుఅందజేయడం జరుగుతుందన్నారు.

అనంతరంపాఠశాలలోమౌలికవసతులుపరిశీలించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం పిల్లలకు అందేలా సూచించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కావిడి ఉత్సవం.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
**ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి సందర్భంగా నిర్వహిస్తున్న స్వామివారి కళ్యాణ మహోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం కావిడి ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. ముందుగా స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో స్థానిక భక్తులు, చిన్నారులు ఆలయానికి చేరుకొని స్వామి వారి కావిడిని భుజాన ధరించి ఆలయ సూపరింటెండెంట్ కె.వి దుర్గాప్రసాద్ కొబ్బరికాయ కొట్టి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.అనంతరం ఆలయ ప్రాంగణం స్వామివారి నామ స్మరణలతో


స్వామివారి కావిడి మోస్తున్న అర్చకులు మరియు గ్రామస్తులు, చిన్నారులు.

మార్మోగింది. మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ క్షేత్ర పురవీధుల్లో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.

వైభవంగా నెమలి వాహనంపై స్వామివారి గ్రామోత్సవంబుధవారం రాత్రి శ్రీవల్లి దేవసేన


నెమలి వాహనంపై స్వామి వారు .

సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని నెమలి వాహనంపై క్షేత్ర పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ముందుగా బలిహరణం సమర్పించి అనంతరం ఆలయ ఏఈఓ వెంకటేష్ కొబ్బరికాయ కొట్టి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

# గంగమ్మ సన్నిధిలో మురికినాటి శ్రీనివాసులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అంబులంపూజ

## స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మారుమోగిన గంగమ్మ సన్నిధానం




**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ నవంబర్ 26**

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం శ్రీ అనంతపురంగంగమ్మదేవస్థానం నందు మురికినాటి శ్రీనివాసులుఆధ్వర్యంలోఅంబులం పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

అయ్యప్ప మాలదరణ స్వీకరించిన అయ్యప్ప భక్తులు మండలంలోని శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానం సన్నిధిలో అయ్యప్ప నామస్మరణతో



మారుమోగించారు. గురుస్వాములు రమణ సామి, హోటల్ రమణా సామి, కోనంపేట రమణ స్వామి వేణు స్వామి, మురికినాటి వెంకటరమణ స్వామి, గంగరాజు స్వామి, వెంకటేశ్వర స్వామి, శుద్ధ మల్ల శ్రీనివాసులు గురుస్వామి, ఆధ్వర్యంలో నిర్వహించిన అంబల పూజ మురికి నాటి శ్రీనివాసులు రత్నమ్మ కుటుంబ సమేతంగా పాల్గొని అయ్యప్ప మాల ధారణ భక్తులతో కలిసి అయ్యప్ప భజనలు లో పాల్గొన్నారు అయ్యప్ప ఉత్సవ విగ్రహం కు గురు స్వాములుఆధ్వర్యంలోఅభిషేకాలుపూజలునిర్వహించి అయ్యప్ప స్వామివారి పూజారి కార్యక్రమాలు చేసి స్వామియే అయ్యప్ప అంటూ మాల ధారణ పాములు స్వామివారికి పూజలు నిర్వహించారు అనంతరం అయ్యప్ప భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు మురికి నాటి శ్రీనివాసులు గురు స్వాములను ప్రతి ఒక్కరిని శాలువాతో సత్కరించి వారి వద్ద నుండి తీర్థప్రసాదాలు తీసుకొనిన్నారు గురు స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ ఆరోగ్య రక్ష అంటూ తెలిపారు మాలధారణ నియమాలు చాలా కఠినంగా ఉంటాయని చెడు అలవాట్లకు దూరంగా ఉండొచ్చని తెలిపారు

ఈ కార్యక్రమంలో మురికి నాటి శ్రీనివాసులు రత్నమ్మ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఇంటికొక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

## పతేపు సదానంద్ ఆధ్వర్యంలో పచ్చదనాన్ని పంచే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(నవంబర్.27):జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపల్ పరిధిలోని యమనంపేట్ బస్తీ దవాఖానా ప్రాంగణంలో పతేపు సదానంద్ ఆధ్వర్యంలో పచ్చదనాన్ని పెంచే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.1998-1999 బ్యాచ్‌కు చెందిన మాజీ పదో తరగతి విద్యార్థులు మానవీయ దృక్పథంతో కలిసికట్టుగా ఈ మొక్కలు నాటేకార్యక్రమాన్నివిజయవంతంగానిర్వహించారు.సమాజ శ్రేయస్సే లక్ష్యంగా,పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని,దానివల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా,అనారోగ్య సమస్యల నుండి రక్షించాలనే ముందుచూపుతో ఈ పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికిశ్రీకారం చుట్టారు.తాము చదువుకున్న నాటిస్ఫూర్తినికొనసాగిస్తూ,కేవలంయమనంపేట్‌లోనే కాకుండా,చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా గత 2005 సంవత్సరం నుండి ప్రతి ఏటా దేవుని గుడిలో వద్ద,స్కూల్ల వద్ద,దవాఖానాల వద్ద మరియు అక్కడ ఇక్కడ అనేది లేకుండా ప్రతి ఒక్క చోట మొక్కలు



నాటడం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "మేము మొక్కలు నాటడమే కాకుండా,ప్రతి ఒక్కరూ 'ఇంటికొక మొక్క' నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నాం.పచ్చదనాన్ని పెంచడం ద్వారానే మనం అనారోగ్య సమస్యల నుండి మనకు మనమే కాపాడుకోగలం.కాలుష్య మహమ్మారి బారిన పడకుండా,ఆరోగ్యవంతులుగా జీవించగలం" అని




ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ ఆలోచనతోనే తాము ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని వారు స్పష్టం చేశారు.ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో పలువురు 1998-1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎలాసానిబాలరాజ్‌యాదవ్,సరస్వతి,రమణారెడ్డి,ప్రసన్నతదితరులు,ఉత్సాహంగా పాల్గొని,మొక్కలు నాటారు.వారి సామాజిక బాధ్యత,పర్యావరణం పట్ల వారి నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు హరిత

## -పకడ్బందీగా చర్యలకు ఆదేశం

**జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 27:**
**( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని చిన్న తిమ్మాపూర్ సింగన్నగూడ గ్రామపంచాయతీ నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు హరిత గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025ప్రక్రియలో భాగంగా ములుగు మండలంలోని చిన్నతిమ్మాపూర్,సింగన్నగూడగ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియను జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. హరిత ఐఏఎస్ పరిశీలించారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ జరగాలని, ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. నామినేషన్ కేంద్రం చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమేష్, తదితరులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ములుగు మండలంలోని వంటిమామిడి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి శిబిరాన్ని





జిల్లా గ్రామపంచాయతీ న్నిక సాధారణపరిశీలకులు కె. హరిత ఐఏఎస్ క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని శిబిర అధికారులకు తెలియజేశారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరంసాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. హరిత, జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎన్. నిశాంతి లతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి సమావేశ పరిచి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ సంబంధించి చర్చించారు.జిల్లాలోఎన్నికలప్రక్రియ ప్రశాంతంగాను పకడ్బందీగాను జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించార




# వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు

**జనసముద్రం న్యూస్ నవంబర్ 27**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నందినివిక్రమార్కల పెద్ద కుమారుడి సూర్య విక్రమాదిత్య సాక్షిల వివాహ నిశ్చితార్థ వేడుక ప్రగతి భవన్ లో అంగరంగ వైభంగా జరిగింది

ఈ కార్యక్రమంకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చిరంజీవి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్రహ్మానందం టీ సుబ్బరామిరెడ్డి తదితరులు

మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వాకిటి శ్రీహరి శ్రీధర్ బాబు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ మొహమ్మద్ అజరుద్దీన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అడ్లూరిలక్ష్మణ్కుమార్సీతక్కకొండాసురేఖతదితరమంత్రులుకాబోయేవధూవరులను ఆశీర్వదించారు



గీత రెడ్డి మధు యాష్కి గౌడ్ పోచారం శ్రీనివాస రెడ్డి కల్వకుంట్ల కవిత జగదీష్ రెడ్డి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర తదితరులు కార్యక్రమనికి హాజరయ్యారు వివిధకార్పొరేషన్చైర్మన్లుఉన్నతాధికారులుంపాల్గొన్నారువ ఝ్యమంత్రి దంపతులు అందరితో కలిసి భోజనం చేయడం విశేషం

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**– తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వారి కుమారుడు కన్నె స్వామి అడువాల సాయి మణి ఆధ్వర్యంలో..**



**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( నవంబర్ 27)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మహపడిపూజ మహోత్సవం తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అదువాల జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

గురుస్వామిలు నీలం దశరథ రెడ్డి, మానల కిషన్, లక్ష్మీపతి , ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు.

దేవాలయం ప్రాంగణంలో . అయ్యప్ప శరణు ఘోషతో స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దేవాలయం మార్మోగింది.

ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

అనంతరం మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అడువాల శ్రీనివాస్ (28వ గురు స్వామి ), అడువాల సాయి మణి (కన్నె స్వామి) అయ్యప్ప స్వామి దీక్ష పరులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram